ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 18 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 30 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## ఉగ్రవాదం అణచివేతలో
# సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

- సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ
- భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం
- ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం):** ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ ..మిగతా 2లో



# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

**లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు**
**చారిత్రక ప్రాంతల సందర్శనకు ఏర్పాటు చేయండి**
**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం):** మిస్ వరల్డ్ పోటీలను కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే ..మిగతా 2లో



పెగాసస్ వ్యవహారం..
# సుప్రీం సంచలన వ్యాఖ్యలు

**దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న**
**పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు**
**పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం):** దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయా లను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ..మిగతా 2లో

## సోషల్ మీడియాలో
# మోడీపై అభ్యంతరకర పోస్టులు

**పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు**
**పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం**
**కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం):** పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ ..మిగతా 2లో

# 52వ సీజేఐగా జస్టిస్ గవాయ్ నియామకం

## కేంద్రం నోటిఫికేషన్ జారీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం):** తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా(సీజేఐ) జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ మంగళవారం నియమితులయ్యారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా మే 13న పదవీ విరమణ చేయనున్నారు. మరుసటి రోజు అంటే మే 14న సీజేఐగా జస్టిస్ గవాయ్ పదవీ బాధ్యతలు చేపడతారు. 52వ సీజేఐగా జస్టిస్ గవాయ్ నియామకాన్ని ప్రకటిస్తూ కేంద్ర న్యాయ శాఖ నోటిఫికేషన్ జారీచేసింది. తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఆరు నెలల పాటు జస్టిస్ గవాయ్ సీజేఐగా కొనసాగనున్నారు.

## కాళేశ్వరం అవినీతి
# కప్పిపుచ్చే యత్నం

**కేంద్రం నివేదికను తప్పపట్టడం దుర్మార్గం**
**సొంత నిర్ణయాలతో లక్ష కోట్లు నీటిపాలు చేశారు**
**అయినా సిగ్గూఎగ్గు లేకుండా మాట్లాడితే ఎలా**
**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**




**హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం):** కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. 'ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమీషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమీషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు ..మిగతా 3లో

# దాయాదికి మరో షాక్

## పాక్ ఎయిర్‌లైన్లకు భారత గగనతలం మూసివేత?




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం):** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ ..మిగతా 2లో

# హైదరాబాద్‌ను వీడిన నలుగురు పాక్ జాతీయులు

## దుబాయ్ మీదుగా పాక్ పకు పయనం



**హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం):** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ వాసుల వీసాలు రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకోవడంతో పాటు, వారు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడంతో హైదరాబాద్‌లో ఉన్నవారు తిరుగు ప్రయాణం కట్టారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు దేశాన్ని విడిచి వెళ్లేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో పాకిస్థానీలు దేశం విడిచి హుటాహుటిన తమ దేశానికి పయనమయ్యారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న పాకిస్థాన్ వాసులను గుర్తించిన పోలీసులు.. వారు వెంటనే నగరం విడిచి పెట్టిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడుతున్నారు. తాజాగా ..మిగతా 2లో



# పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత

చెన్నూర్, ఏప్రిల్ 29. (ప్రభాత ఉదయ): గత కొద్ది రోజుల క్రితం పోగొట్టుకున్న 5ఫోన్లను సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకుని భాదితులకు చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావ్ అప్పగించారు. ఫోన్లు పోగొట్టుకున్న భాదితులు ఆందోళన చెందకుండా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ నందు పిర్యాదు చేయాలని, ఎవరికైనా ఫోన్లు దొరికినట్లయితే భాధ్యతగా ఫోను తీసుకువచ్చి సమీప పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం మొబైల్ ఫోన్లకు పట్టుకోవడంలో సహకరించిన రైటర్ జీవన్ రావ్, గన్ మెన్ జయకృష్ణ, హెూం గార్డ్ ఖదీర్ లను సీఐ దేవేందర్ రావు అభినందించారు.



# రైతుల భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్ ఏప్రిల్ 29, ( ప్రభాత ఉదయం బ్యూరో): రైతుల అనేక సమస్యలు భూ భారతి చట్టం ద్వారా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్ లో మంగళవారం వరంగల్ జిల్లా మండలాల రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన సమస్యలను భూ భారతి చట్టం ద్వారా తీర్చుకోవడానికి వీలవుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల పర్యటించి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ,నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్, నగర్ కమిషనర్, ఆర్డీవో రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులు జాగ్రత్తలు తీసుకోవాలి: కార్పొరేటర్

వరంగల్ ఏప్రిల్ 29,(ప్రభాత ఉదయం బ్యూరో): మున్సిపల్ కార్మికులు ఎండకు జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ సువర్ణ సురేష్ అన్నారు .మంగళవారం ఇలా వరంగల్ ఖిలా వరంగల్ 37 డివిజన్ లో మున్సిపల్ సిబ్బందికి ఒక పూట పని అమలు చేస్తూ వారికి మధ్యాహ్న భోజనం సౌకర్యాన్ని మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున వారికి టోపీలు అందజేశారు.

# సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు

మొదటి పేజీ తరువాయి...

మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోం దన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఆపదలో అన్న అంటే నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయనిధితో

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

వరంగల్ ఏప్రిల్29,(ప్రభాత ఉదయం బ్యూరో): హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65, 66వ డివిజన్ల , హసన్పర్తి మండల పరిధి గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 63 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 23లక్షల 03వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు.పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు



భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుధీర ప్రాంతాల నుంచి నా దగ్గరికి రావడానికి డబ్బులు ఖర్చు కాకుండా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు అయ్యాల రామిరెడ్డి, కనపర్తి కిరణ్ మరియు డివిజన్ల హసన్పర్తి మండల పరిధిలోని గ్రామాల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెగాసస్ వ్యవహారం..

# సుప్రీం సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి...

ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే,అది ఎలా,ఎవరిపై ఉపయోగిం చారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడిరది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖల్కైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్కు చెందిన ఎన్ఎస్వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్ను ఎన్ఎస్వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు-ంది. అయితే, ఈ పెగాసస్ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు- పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు- తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ- నివేదిక రూపొందించింది.

# దాయాదికి మరో షాక్

మొదటి పేజీ తరువాయి...

నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

'ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు" అని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే.

ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన పాక్ ఎయిర్లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది.

ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. ఇందుకోసం ఓవర్ఫ్లైట్ ఫీజు కింద పాక్ రోజుకు 1,20,000 డాలర్లు వసూలుచేసింది. ఇప్పుడు ఆ మొత్తాన్ని దాయాది నష్టపోవాల్సిందే. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం..

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

మొదటి పేజీ తరువాయి...

సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది.



## మిస్ వరల్డ్

# పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి...

కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలి రానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్, హదరాబాద్లలో హెరిటేజ్ వాక్లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# హైదరాబాద్ను వీడిన నలుగురు పాక్ జాతీయులు

మొదటి పేజీ తరువాయి...

నలుగురు పాకిస్థానీలు హైదరాబాద్ను వీడి పాకిస్థాన్కు వెళ్లిపోయారు. ఆ నలుగురిలో ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు, మరో బాలుడు ఉన్నారు. వీరంతా కూడా శంషాబాద్ విమానాశ్రయం నుంచి దుబాయ్ మీదగా పాకిస్థాన్కు వెళ్లిపోయారు. నలుగురు పాకిస్తానీలు ఆదివారమే హైదరాబాద్ నుంచి వెళ్ళిపోయారు. తెలంగాణలో మరికొంత పాకిస్తానీలకు సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులు వెరిఫై చేస్తున్నారు. పాకిస్థానీలకు గడువు ముగింపు ఉండటంతో నిన్నటి వరకు నలుగురు పాకిస్థానీలు వెళ్ళిపోయినట్టు- అధికారులు చెబుతున్నారు. కాగా.. కేంద్రం ఆదేశాలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్లో మొత్తం 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు. అయితే వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసాపై ఉన్నారని, మిగిలిన వారందరికీ లాంగ్ టర్మ్ వీసాలు కలిగి ఉన్నట్లు- తెలుస్తోంది. అయితే లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో షార్ట్ టర్మ్ వీసా ఉన్న నలుగురు పాకిస్థానీలను దేశం విడిచి వెళ్లాల్సిందిగా హైదరాబాద్ పోలీసులు నోటీ-సులు జారీ చేశారు. గడువులోపు దేశం విడిచి వెళ్లని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరికాలు జారీ చేశారు. ఈ క్రమంలో నలుగురు పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లిపోయారు. అయితే పాకిస్థాన్ పౌరులు దేశం విడిచి వెళ్లేందుకు ఏప్రిల్ 29 వరకు కేంద్ర ప్రభుత్వం డెడ్లైన్ విధించిన విషయం తెలిసిందే. మెడికల్ పరంగా వచ్చిన వారికి కూడా ఈరోజు వరకు గడువు విధించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అలర్ట్ అయి.. పాకిస్థానీలను గుర్తించి వారిని దేశం విడిచి వెళ్లాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. దీంతో నేటితో గడువు ముగియనుండటంతో ఇప్పటికే అనేక మంది పాకిస్థానీలు తమ దేశానికి తిరుగుముఖం పట్టారు.

# ప్రవేశ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు: కలెక్టర్ సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) జిల్లాలో నీట్ ప్రవేశ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు నీట్ యూజీ -2025 పరీక్ష నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మే 4వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించే నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గత ఏడాది ఈ పరీక్ష నిర్వహణపై పలు ఆరోపణలు వచ్చిన దృష్ట్యా ఈసారి ఎటువంటి లోపాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో మూడు ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరీక్షలకు మొత్తం 1029 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద జామర్లను ఏర్పాటు చేయడంతో పాటు, పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల బయోమెట్రిక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు తో పాటు ఏదైన ఒక గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్లు, పర్సులు, బంగారు ఆభరణాలు తదితర ఎలాంటి వస్తువులు అనుమతించరాదని సూచించారు. ఆయా కేంద్రాల్లో కంట్రోల్ రూం, సీపీ కెమెరాలు,అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలను పక్కనుందిగా నిర్వహించాలన్నారు. బ్యాంకుల నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా,పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లు ఏర్పాటు చేసి అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతరంగా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదర్శించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగు నీరు, మరుగుదొడ్లతో పాటు పరిశుద్య పనులను చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9100901606 ను సంప్రదించాలని సూచించారు. పరీక్ష చాలా కీలకమైనందని, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఒక్క సెంటర్ లో చిన్న పొరపాటు జరిగితే దేశం మొత్తం విద్యార్థులకు ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్ష విజయవంతంగా జరిగేలా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ శ్రీనివాస రావు, డిఎస్పీ మొగలయ్య, డి.ఈ.ఓ అబ్దుల్ గని, చీఫ్ సూపరిండెంట్ దేవేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి ఈ.ఈ రమేష్ బాబు,మున్సిపల్ కమిషనర్ దశరథ్, ప్రిన్సిపల్స్, బ్యాంక్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లు-2025ను వ్యతిరేకిస్తు నేడు 15 నిమిషాల పాటు కరెంటును ఆపివేయండి: ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

బుద్వేల్, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) : వక్ఫ్ సవరణ బిల్లు 2025 ను నిరసిస్తు బుధవారం రాత్రి 9 గంటల నుంచి 9:15 నిమిషాల వరకు ఇళ్లల్లో, దుకాణాలలో కరెంటు ను ఆపి వేసి నిరసన తెలపాలని మజ్లిస్ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కోరారు. ఇళ్లల్లో కరెంటు ఆపి ఇంటి పైకి ఎక్కి కొవ్వొత్తులను వెలిగించి వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు బిబిప్రధానమంత్రి నరేంద్రమోడీ కి తెలిసేటట్లు చేయాలన్నారు. ఇదే విషయాన్ని ఆల్ ఇండియా ముస్లిమ్ పర్సనల్ లా బోర్డు ఈ నెల 30న రాత్రి 9 గంటల నుంచి 9:15 నిమిషాల వరకు తమ తమ ఇళ్లలోని కరెంటును, దుకాణాలలోని కరెంటు ను ఆపి నిరసన తెలపాలని పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. మంగళవారం ఆయన దారుసలాం లో మీడియా తో మాట్లాడారు. భారత రాజ్యాంగానికి, ఫండమెంటల్ రైట్స్ కు వ్యతిరేకంగా ఆర్టికల్ 14, 15, 25, 26 ల అతిక్రమణ అని కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా చూడాలన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజ్

వరంగల్ ఏప్రిల్ 29 ,(ప్రభాత ఉదయం బ్యూరో): భూ భారతి చట్టంపై రైతులందరికీ అవగాహన కల్పించే కార్యక్రమానికి విచ్చేసిన రెవిన్యూ గృహ నిర్మాణ %ఌ% పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని వరంగల్ మమూనూర్ ఎయిర్పోర్ట్ నందు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

## కాళేశ్వరం అవినీతి కప్పిపుచ్చే యత్నం

మొదటి పేజీ తరువాయి...

తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు.





దుర్గానగర్ లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## దుర్గానగర్‌లో అభివృద్ధి పనులు చేపట్టండి: తోకల

బుద్వేల్, ఏప్రిల్ 29 (ప్రభాత ఉదయం): దుర్గానగర్ కాలనీలో వీలైనంత త్వరగా అభివృద్ధి పనులు చేపట్టేలా అధికారులతో మాట్లాడతానని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన రాజేంద్రనగర్ సర్కిల్ ఇం జనీరింగ్ ఏఈ నర్సింహ్మమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ లతో కలసి దుర్గానగర్ లో పర్యటిం చారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వివరించారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి, బబ్లు, జనార్ధన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, శంకర్ రెడ్డి , శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న, సన్న కారు రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయంలో డిజిటల్ విప్లవం తీసుకురావాలి

### తెలంగాణ ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి




హైదరాబాద్, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) దేశంలో వ్యవసాయంలో చిన్న, సన్నకారు రైతులు నిలతొక్కుకొని ఉండేందుకు వెంటనే సాంకేతిక మద్దతు, అలాగే డిజిటల్ పద్ధతులను ఆపాదించాల్సిన అవసరం ఉందని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సోమాజిగూడ లో సిఐఐ ఆధ్వర్యంలో జరిగిన అగ్రి విజన్ 20 25 లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహిస్తూ మాట్లాడారు. చిన్న , సన్న కారు రైతుల వ్యవసాయాన్ని బలోపేతం చేస్తేనే భవిష్యత్తులో ఎదురయ్యే పర్యావరణ మార్పులను దీటుగా తట్టుకోగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు టెక్నాలజీ ఆధారిత అనువర్తనాలను వ్యవసాయంలో సుస్థిరత, ఉత్పాదకత పెంపుకు వాడుకోవాలని కోరారు. పంటల వైవిద్దీకరణ పెంపొందించాల్సిన అవశ్యకత ఉందని తెలిపారు. సంస్థలు ఆవిష్కరణలను ప్రభుత్వ పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తే రైతులకు తొందరగా చేర్చవచ్చని తెలిపారు. భవిష్యత్తులో ఎంతో ఆశాజనకంగా కనిపిస్తున్న ఉద్యాన పంటల్లో కోత అనంతరం నష్టాల తగ్గింపుకు డిజిటల్ అప్లికేషన్స్ అవసరమని, ఆ దిశగా పరిశోధన ముమ్మలం చేయాలని కోరారు. రాష్ట్రంలో కొరతగా ఉన్న కూరగాయలు, నూనె గింజలు, అపరాల పంటలను వైవిద్దీకరణలో భాగంగా, భారీగా ప్రోత్సహించాలని తెలిపారు. భవిష్యత్తులో వ్యవసాయం సాగునీటి అందుబాటు, నేలల్లో బలం పర్యావరణంలో మార్పుల పైనే ఆధారపడి ఉంటుందని, వీటిని చాలా జాగ్రత్తగా తీసుకోవాల్సిన అవసరం ఉందని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### వేముల రామక్రిష్ణ





వేముల రామకృష్ణ ను అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న పోలీసులు

బుద్వేల్, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) : ఫీజు బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తు బీసీ విద్యార్థి సంఘం మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునివ్వడంతో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామక్రిష్ణను తెల్లవారు జామున 5:30 గంటలకు రాజేంద్రనగర్ లోని ఆయన నివాసం వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యాహ్నం 1:30 గంటలకు రాజేంద్రనగర్ పోలీసులు ఆయనను విడిచిపెట్టారు. ఈ సందర్భంగా వేముల రామక్రిష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 14లక్షల 75వేల మంది విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న రూ.7,500ల కోట్ల పీజు బకాయిలను చెల్లించాలని కోరుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. చాలా విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్టు లెక్షరర్లకు వేతనాలు ఇవ్వకపోవడంతో అధ్యాపకులు పరీక్షలు నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్ కోసం నిధులు కేటాయించకుండ అందాల పోటీలకు, మూసీ సుందరీకరణకు, కాంట్రాక్టర్లకు నిధులు కేటాయిస్తు విద్యార్థులను గాలికొదిలేస్తుందన్నారు. ప్రభుత్వం సకాలంలో స్కాలర్ షిప్ లు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు సరిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారన్నారు. దీంతో విద్యారులు ఉన్నత విద్యకు దూరం అపతున్నారన్నారు. ఉద్యోగాలు కోల్పోయేలా కూడా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజుల బకాయిలను చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం నాయకుడు వేముల రామక్రిష్ణ డిమాండ్ చేశారు.




జమ్మూ కాశ్మీర్ ఉగ్ర దాడిని నిరసిస్తూ నగరంలోని గన్ పార్క్ వద్ద నిరసన తెలుపుతున్న బీ ఆర్ ఎస్ కార్పొరేటర్లు. చిత్రంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్

## ఉగ్ర దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి

### బాధిత కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలి

### రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్

బుద్వేల్, ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం): జమ్ము కాశ్మీర్ పహాల్గామ్ లో ఈ నెల 28న జరిగిన ఉగ్రదాడిని దేశ ప్రజలందరూ ఖండించాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ అన్నారు. అమాయక పర్యాటకులపై ఉగ్రావాదులు చేసిన దాడిని హేయమైన చర్యగా ఆమె అభివర్ణించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పర్యాటక స్థలాల వద్ద బందోబస్తును కల్పించాలన్నారు.

గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న చిన్నారులు



## బాబుల్ రెడ్డినగర్ అంగన్ వాడీ కేంద్రం-2లో గ్రాడ్యుయేషన్ డే

బుద్వేల్ ఏప్రిల్ 29(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ ఆంగన్వాడీ కేంద్రం సెంటర్ 2 లో మంగళవారం విద్యార్థులకు గ్యాడ్యుయేషన్ డే నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ అనిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ కవిత, సూపర్వైజర్ పద్మజ లు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఐదేళ్ల లోపు ఉన్న చిన్నారులకు ప్రొగ్రెస్ కార్డులను అందజేసి వారిని ప్రాథమిక పాఠశాలలో చేర్పించనున్నట్లు సీడీపీఓ కవిత తెలిపారు. చిన్నారుల విద్యారంభానికి ఇది ఒక మ ఖ్యమైన మైలు రాయి అన్నారు. చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో ఉం దన్నారు. భాల్యం నుంచి విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా బలమైన భవిష్యత్తు సాధ్యమౌతుం దన్నారు. గ్రాడ్యుయేషన్ డే విద్యార్థులలో నమ్మకాన్ని, తల్లిదండ్రులలో విద్యపై అవగాహన కలుగుతుందన్నారు. సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ, ప్రతి బాలుడు విద్యను ప్రారంభించే మె దటి అడుగు అంగన్వాడీ కేంద్రం నుంచే మొదలౌతుందన్నారు. ఈ కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం, శారీరక, మానసిక అభివృద్ధి కోసం అందించే సేవలు భవిష్యత్ పాఠశాల జీవితం కోసం వారిని సిద్ధం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నవ యువ యువజన సంఘం అధ్యక్షుడు ఎర్వ కుమారస్వామీ, సాంస్కృతిక కార్యదర్శి జి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కొత్త వాడ చేనేత కార్పెట్ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి



## బహుకరించిన చిప్ప వెంకటేశ్వర్లు

వరంగల్ ఏప్రిల్ 29, (ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం (ఆర్ ఓ ఆర్) -2025 అమలులో భాగంగా మంగళవారం వరంగల్ ఉర్సు గుట్ట దగ్గర ఉన్న నానీ గార్డెన్స్ లో నిర్వహించిన వరంగల్ ఖీలా వరంగల్ మండలాల అవగాహన సదస్సు కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మంత్రి కొండా సురేఖ సూచనల మేరకు కొత్తవాడ చేనేత కార్పెట్ (దర్రీ) టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు బహూకరించి నూలు దండ వేశారు. ఈ సందర్భంగా మరోసారి వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మా చేనేత సంఘాలను సందర్శించాలని కోరడం జరిగింది. చేనేత సంఘాలకు త్వరలో ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల చేనేత బకాయిలు రద్దు పరచి త్రిఫ్ట్ పథకాన్ని పునర్ ప్రారంభించినందుకు ఇద్దరు మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత పద్మశాలీ నాయకులు బాసాని కరుణాకర్, దాసరి రాజశేఖర్, కుసుమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యంతో సీఎం పేదల మనసు దోచుకున్నారు

### మంత్రులు శ్రీనివాస్ రెడ్డి ,కొండ సురేఖ

### వరంగల్లో సన్నబియ్యం లబ్ధిదారుల గృహంలో సహపంక్తి భోజనం చేసిన మంత్రులు,ఎమ్మెల్యే ,కలెక్టర్

వరంగల్ ఏప్రిల్ 29,( ప్రభాత ఉదయం బ్యూరో): రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల మనసు చేస్తున్నారని, పేదల కడుపు నింపేందుకు పకడ్బందీగా సన్న బియ్యం పంపిణీ అమలు చేస్తున్నామని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిఆర్ నగర్లో సన్నబియ్యం లబ్ధిదారుల గృహంలో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ,వరంగల్ నగర్ కమిషనర్ తానాజీ వాకడే అధికారులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక



# ఎన్టీఆర్-నీల్ కాంబినేషన్

## 2026 జూన్ రిలీజ్ అంటూ ప్రకటన

ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ ఈ కాంబినేషన్లో సినిమా అనగానే అంచనాలు ఆకాశాన్నంటాయి. కెజియఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమా కావడం ఒకటైతే ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అవడం టైగర్ ఫ్యాన్స్ ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలు టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో పాటు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.కాగా ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రోజు ప్రకటించారు మేకర్స్. కానీ అనుకోని కారణాల కారణంగా షూటింగ్ వాయిదా పడుతూ వస్తుండడం, మధ్యలో వార్ 2కు ఆగష్టులో ప్రమోషన్స్ కోసం డేట్స్ ఇవ్వాల్సి ఉండడం వంటి కారణంగా ఈ సినిమా సంక్రాంతికి రాదు అనే వాదనలు వినిపించాయి. ఆ వాదనలకు తెరదించుతూ న్యూ రిలీజ్ డేట్ ను ప్రకటించారు మేకర్స్. 2026 జూన్ 25న ఎన్టీఆర్ నీల్ సినిమాను రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేసారు. అలాగే యంగ్ టైగర్ పుట్టిన రోజు కానుకగా మే 20న న ఎన్టీఆర్, నీల్ సినిమా గ్లిమ్స్ రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వారం క్రితం యంగ్ టైగర్ ఈ సినిమా సెట్స్ లో పాల్గొన్నారు.

### చిత్రదర్శకురాలుకు

# అరుదైన గౌరవం

## ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీలో కపాడియాకు చోటు

భారతీయ చలనచిత్ర దర్శకురాలు పాయల్ కపాడియాకి అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 జ్యూరీలో పాయల్ చోటు దక్కించుకున్నారు. గతేడాది పాయల్ దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్స అనే చిత్రం కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో గ్రాండ్ పిక్స్ అవార్డు గెలుచుకున్న విషయం తెలిసిందే. ముంబై, కొంకణ్ బ్యాక్డ్రాప్లో ఈ చిత్రం మహిళా స్నేహం, ప్రేమ ఆకాంక్షల గురించి రూపొందించబడింది. ఈ సినిమా విడుదలై ప్రశంసలు అందుకోవడమే కాకుండా.. 30 సంవత్సరాల తర్వాత కేన్స్ ఫెస్టివల్లో నిలిచిన మొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించింది. అయితే తాజాగా పాయల్ కపాడియా జ్యూరీ మెంబర్గా చోటు దక్కించుకుంది. ఈ వేడుకలో ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ అధ్యక్షురాలిగా ఫ్రెంచ్ నటి జూలియెట్ బినోష్ వ్యవహరించనుండగా.. జ్యూరీలో పాయల్తో పాటు హాలీవుడ్ నటి హాలీ బెర్రీ, ఇటాలియన్ నటి ఆల్బా రోర్వాచర్, కొరియన్ దర్శకుడు హాంగ్ సాంగ్సూ, కాంగోలీస్ దర్శకుడు డైయెడో హమాడి, మెక్సికన్ దర్శకుడు కార్లోస్ రేగాడాస్, ఫ్రెంచ్-మొరాకన్ రచయిత్రి లీలా స్లిమాని కూడా సభ్యులుగా చోటు దక్కించుకున్నారు. గతేడాది దర్శకురాలిగా ఎంట్రీ ఇచ్చిన పాయల్ ఈసారి జ్యూరీ సభ్యురాలిగా కేన్స్లో భారతీయ సినిమాకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ చలనచిత్రోత్సవం మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్లోని కేన్స్లో జరగనుంది.





# ఆగనంటున్న అలియా భట్

ప్రముఖ బాలీవుడ్ నటి, జాతీయ అవార్డు గ్రహీత అలియా భట్ కు ఫిల్మ్ ప్రొడక్షన్ విషయంలోనూ మంచి పేషన్ ఉంది. అందుకే తాను ప్రధాన పాత్ర పోషించిన 'జిగ్రా' సినిమా నిర్మాణంలో భాగస్వామిగా వ్యవహరించింది. తెలుగు వారికి 'ట్రిపుల్ ఆర్' మూవీతో చేరువైన కారణంగా అలియా భట్ 'జిగ్రా'ను తెలుగులో డబ్ చేసి, భారీ స్థాయిలో విడుదల చేసింది. కరణ్ జోహార్ తో కలిసి నిర్మించిన ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయినా... నిర్మాతగా తన అడుగులు ముందుకే అని చెబుతోంది అలియా భట్. ప్రస్తుతం అలియాభట్ 'ఆల్ఫా', 'లవ్ అండ్ వార్' చిత్రాలలో నటిస్తోంది. ఓ పక్క నటిస్తూనే మరో పక్క ప్రొడక్షన్ వ్యవహారాలనూ చక్కబెడుతోంది. తన సొంత నిర్మాణ సంస్థ ఎటర్నల్ సన్ షైన్ ను ముందుకు తీసుకెళుతోంది. తాజాగా యూత్ ను అట్రాక్ట్ చేసేలా ఓ అడల్ట్ వెబ్ సిరీస్ ను అలియా నిర్మించబోతున్నట్టు ముంబై సినీ వర్గాల సమాచారం. ఇప్పటికే నటీనటుల ఎంపిక పూర్తయ్యిందని, అమెజాన్ ప్రైమ్ తో ఆమె ఒప్పందం కుదుర్చుకున్నారని తెలుస్తోంది. రెండు యువ జంటల మధ్య ఈ కథ సాగుతుందట. వెబ్ సిరీస్ రియలిస్టిక్ గా ఉండాలనే ఉద్దేశ్యంలో వీలైనంత వరకూ కొత్త వారినే అలియా టీమ్ ఎంపిక చేసిందని అంటున్నారు. ఇదే కాకుండా మంజు కపూర్ రాసిన 'డిఫికల్ట్ డాటర్స్' నవల ఆధారంగానూ ఓ ప్రాజెక్ట్ ను అలియా రెడీ చేస్తోందట. అలానే అలియా సోదరి షహీన్ భట్ కూడా ఎటర్నల్ సన్ షైన్ బ్యానర్ లో ఓటీటీ కోసం ఓ షో ను ప్లాన్ చేస్తోందని సమాచారం. మరి నిర్మాతగా వెండితెరపై సక్సెస్ అందుకోలేకపోయిన అలియా భట్... ఈ వెబ్ సిరీస్, షోస్ తో అయిన లాభాలను పొందుతుందేమో చూడాలి.



# మణిరత్నం-శింబు కాంబోలో....



ప్రముఖ తమిళ దర్శకుడు మణిరత్నం, విఖ్యాత నటుడు కమల్ హాసన్ కాంబినేషన్ లో 'నాయకుడు' తర్వాత వస్తున్న సినిమా 'థగ్ లైఫ్' . ఈ సినిమాను వీరిద్దరూ కలిసి నిర్మిస్తున్నారు. జూన్ 5వ తేదీ 'థగ్ లైఫ్' మూవీ పాన్ ఇండియా స్థాయిలో వివిధ భాషల్లో విడుదల కాబోతోంది. ఎ.ఆర్. రెహమాన్ దీనికి సంగీతం అందించారు. విశేషం ఏమంటే... దీని తర్వాత మణిరత్నం చేయబోయే సినిమా కూడా ఇప్పటికే ఫైనలైజ్ అయ్యిందని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 'థగ్ లైఫ్'లో కమల్ హాసన్ తో పాటు కీలక పాత్రను పోషించిన శింబు... మణిరత్నం తదుపరి చిత్రంలో హీరోగా నటించబోతున్నాడట. విశేషం ఏమంటే... 'థగ్ లైఫ్'కు ముందు కూడా 'చెక్క చివంద వానమ్' మూవీలో శింబు కీ-రోల్ ప్లే చేశారు. అప్పుడు ఏర్పడిన అనుబంధంతోనే మణిరత్నం 'థగ్ లైఫ్'లో శింబుకు మరోసారి ఛాన్స్ ఇచ్చాడు. ఇచ్చిన పాత్రను అర్థం చేసుకుని అందులోకి పరకాయ ప్రవేశం చేసే శింబు అంటే మణిరత్నంకు బాగా గురి కుదిరిందనిపిస్తోంది. అందుకే తన తదుపరి చిత్రంలో అతన్నే హీరోగా ఎంపిక చేసుకున్నాడని అంటున్నారు. 'చెక్క చివంద వానమ్' మూవీ తెలుగులో 'నవాబ్' పేరుతో డబ్ అయ్యింది కానీ ఇక్కడీ సినిమా పెద్దంతగా ఆడలేదు.

మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ 'పొన్నియన్ సెల్వన్'ను తెరకెక్కించిన లైకా ప్రొడక్షన్స్ సంస్థ మణిరత్నం - శింబు మూవీని నిర్మించబోతోందట. విశేషం ఏమంటే... శింబు 'థగ్ లైఫ్'తో పాటు మరో మూడు సినిమాలను చేస్తున్నాడు. జూన్ లో 'థగ్ లైఫ్' విడుదలైన తర్వాత మరి అతను ఏ సినిమాలకు ప్రాధాన్యమిస్తాడు, మణిరత్నం సినిమాకు ఎలా డేట్స్ అడ్జెస్ట్ చేస్తాడు అనేది వేచిచూడాలి.

### గుళ్లకు వెళ్లినంత మాత్రానా

# బీజేపీలో చేరినట్లు కాదు

గుడులకు వెళ్లినంత మాత్రాన బీజేపీలో చేరినట్లు కాదు అని నటి ప్రీతీ జింతా అన్నారు. విదేశాలకు వెళ్లిన తర్వాత స్వదేశం విలువ మరింత తెలిసి వచ్చిందన్నారు. ఏడేళ్ల బ్రేక్ తర్వాత ప్రీతీ జింతా మళ్లీ హిందీ సినిమాలో నటించనున్నారు. రాజ్కుమార్ సంతోషి తీస్తోన్న లాహెూర్ 1947లో ఆమె నటిస్తోంది. అయితే ఇటీవల మహాకుంభమేళాకు వెళ్లిన ఆమె అక్కడ పుణ్యస్నానాలు చేశారు. ఆ తర్వాత వారణాసిలో ఉన్న కాశీ విశ్వేశ్వరుడిని మహాశివరాత్రి నాడు దర్శించుకున్నారు. అయితే సోషల్ మీడియాలో ఓ వ్యక్తి ప్రీతీకి ప్రశ్న వేశారు. బీజేపీలో చేరుతున్నారా అని ఆమెను అడిగారు. సోమవారం రాత్రి ఆ ప్రశ్నకు ప్రీతి జింతా బదులిచ్చారు. సోషల్ మీడియా జనంతో ఇదే సమస్య అని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా ద్వారానే నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. గుడికి వెళ్లినా, కుంభమేళాకు వెళ్లినా.. తన ఐడెంటీ పట్ల గర్వంగా ఫీలవుతున్నానని, దీని ఉద్దేశంతో రాజకీయాల్లో చేరుతున్నట్లు కాదన్నారు. విదేశాల్లో ఉన్న సమయంలో.. భారత దేశ ఔనత్యం తెలిసివచ్చిందన్నారు. అందరి తరహాలోనే తాను కూడా భారత దేశాన్ని అభినందిస్తున్నాన్నారు. విదేశాల్లో జీవిస్తున్న ఓ తల్లిగా.. తన పిల్లలకు భారతీయ విలువలు నేర్పస్తున్నట్లు చెప్పారు. భారతీయ మూలాలు ఉన్న విషయాన్ని మరిచిపోకుండా చేస్తున్నాన్నారు. ప్రీతీ జింతా ప్రస్తుతం లాస్ ఏంజిల్స్లో తన భర్త జీన్ గుడ్ఎనాఫ్తో కలిసి జీవిస్తున్నారు. ఆమె కవల పిల్లలు గియా, జే కూడా వారితోనే ఉన్నారు. మా పిల్లలను హిందువులుగా పెంచుతున్నామని, కానీ తమపై విమర్శలు వస్తున్నాయని, కొందరు దీన్ని రాజకీయం చేస్తున్నారని, పిల్లలకు వాళ్ల మతం గురించి చెబుతున్నట్లు ఆమె చెప్పారు.

# 'కిష్కింధపురి' గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటిస్తున్న ఫాంటసీ హారర్ థ్రిల్లర్ కిష్కింధపురి . అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ దర్శకత్వం వహిస్తున్నారు. షైన్ స్క్రీన్ బ్యానర్పై సాహు గారపాటి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. తాజాగా ఫస్ట్ గ్లింప్స్ను విడుదల చేసింది చిత్రయూనిట్. గ్లింప్స్ చూస్తుంటే మంత్రాలతో మూసివేయబడిన ఒక పాత మహాల్లోకి హీరో తన అనుచరులతో కలిసి వెళ్లిన అనంతరం ఆ మహాల్లో ఏం జరిగిందనేది ఈ సినిమా అని తెలుస్తుంది. గ్లింప్స్లో చూపించిన సీన్స్ చూస్తుంటే ఉత్కంఠభరితంగా ఉండబోతోందని తెలుపుతున్నాయి. పూర్తిగా కొత్త కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతుందని.. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కెరీర్లో ఇది ఒక ప్రత్యేకమైన సినిమాగా నిలవనుందని చిత్రబృందం తెలిపింది. ఈ సినిమాను ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608